కర్నూలు | నంద్యాల
వార్త
12 జూన్ 2025 గురువారం పేజీలు 4

రూ.13.45 కోట్లతో ఆళ్లగడ్డ అభివృద్ధి పనులు

- ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ

ఆళ్లగడ్డ, జూన్ 11, ప్రభాతవార్త: రూ.13.45 కోట్లతో ఆళ్లగడ్డ అభివృద్ధి చేపడుతన్నామని ప్రతిచోట సీసీ రోడ్ల నిర్మాణం జరిగేలా చూసుకుంటామని ఎమ్మెల్యే భూమా అఖిల తెలిపారు. బుధవారం ఆళ్లగడ్డ తాలూకాపరిధిలోని పలుచోట్ల భూమిపూజ, సీసీ రోడ్ల ప్రారంభోత్సవాల కార్యక్రమాలు ప్రారంభించారు. ఈకార్యక్రమాలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయి భూమి పూజ ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తిచేసుకున్న సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం రోడ్లకు భూమి పూజలు, రోడ్ల ప్రారంభోత్సవాలు ఒక పండుగలా చేసుకోవడం జరిగిందన్నారు. మొత్తం రూ.13.45 కోట్లు ఆళ్లగడ్డ అభివృద్ధికి నిధులు రావడం జరిగిందన్నారు అభివృద్ధి అంటే ఏమిటో ఆళ్లగడ్డ నుండి అమరావతి వరకు చేరేలా చేసి చూపిస్తామని వైసీపీ నాయకులు మేం చేసే అభివృద్ధి చూసి హర్షించేవిధంగా చేస్తానని ఎన్డీయే కూటమి ఇచ్చిన హామిలను ప్రతిఒక్కటి నేరవేరుస్తుందని తల్లికి వందనం త్వరలో అమలులోకి వస్తుందని మూడు గ్యాస్ సిలిండర్లు దీపం పథకం కింద ఇవ్వడం జరిగిందని ఆగష్టు 15న ఉచిత బస్సు ప్రయాణం మొదలవుతుందని ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ తెలిపారు.

అంగరంగ వైభవంగా శ్రీపెద్దమ్మతల్లి దేవర..

- 40 ఏళ్ళ తరువాత పెద్దమ్మ దేవర
- బంధుమిత్రులతో కిట కిటలాడిన యాగంటిపల్లె
- సిఐ ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు

బనగానపల్లె, జూన్ 11, ప్రభాతవార్త: బనగానపల్లె మండలం యాగంటి పల్లె గ్రామంలో 40 సంవత్సరాల అనంతరం మంగళ, బుధవారాల్లో నిర్వహించిన శ్రీపెద్దమ్మతల్లి జాతర అత్యంత వైభవంగా జరిగింది. గ్రామం నడిబొడ్డున బొడ్డు రాయి వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపంలో శ్రీపెద్దమ్మతల్లి విగ్రహాన్ని కూర్చొబెట్టి సాంప్రదాయం ప్రకారం బలి కృతువు అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామంలోని కులాలకతీతంగా అన్నికుటుంబాల మేళ తాళాలతో దండాదీపం, బోనాలతో ఊరేగింపుగా వచ్చి అమ్మవారిని దర్శించుకొని మొక్కుబడులుచెల్లించి శ్రీపెద్దమ్మ తల్లి కృపకు పాత్రులు అయ్యారు. జాతర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరకుండా బనగానపల్లె సిఐలు ప్రవీణ్‌కుమార్, మంజునాథ్‌రెడ్డిల అధ్వర్యంలో బనగానపల్లె నందివర్గం, అవుకు ఎస్ఐలు బిటి వెంకటసుబ్బయ్య, దుగ్గిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి పోలీస్ సిబ్బంది యాగంటి పల్లెలో భారీ బందోబస్తు నిర్వహించారు. పెద్దమ్మతల్లి మండపం వద్ద ట్రాఫిక్ నియంత్రణకు సంబంధించి పోలీసులు తీసుకున్న జాగ్రత్తల వల్ల జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా ముగిసింది.

బడి గంటలు.. మోగే వేళ..!

- ఆటలకు టాటా..ఇక బడి బాట..
- అక్షర యజ్ఞానికి అక్షరోద్యమ బాట..
- నేటి నుంచి పాఠశాలల పున: ప్రారంభం..
- ఇంకా పాఠశాలలకు చేరని విద్యార్థుల యూనిఫామ్‌లు..
- అరకొర వసతులతో పాఠశాలలు..

వేసవి సెలవులు ముగిశాయి.. పాఠశాలలు గురువారం నుంచి పున: ప్రారంభం కానున్నాయి.. 50 రోజుల తర్వాత బడి గంట మోగనుంది.. అక్షర యజ్ఞానికి బడులు తెరుచుకుంటున్నాయి. అక్షరోద్యమ బాట పట్టిన పిల్లలంతా ఆటలకు రామమిస్తూ.. చదువు బాట పట్టనున్నారు. కొత్త విద్యా సంవత్సరం మొదలవుతున్నా సమస్యలు మాత్రం యధావిధిగా కొనసాగుతున్నాయి.. ఏటా పాఠశాలల ప్రారంభానికి ముందు పాలకులు, అధికారులు ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య అందిస్తాం.. కార్పొరేట్ తరహా వసతులు కల్పిస్తామంటూ ప్రచారం చేస్తున్నారు. తీరా బడులు తెరిచే నాటికి కనీసం దుమ్ము కూడా దులపని పరిస్థితి నెలకొంటుంది.. ఎప్పుడు కూలిపోదామా అని ఎదురు చూసే భవనాలు.. విరిగిన కిటికీలు.. తలుపులు, బల్లలు, దుమ్ము పట్టిన తరగతి గదులు.. పనిచేయని కుళాయిలు.. తాళాలు తెరుచుకోని మరుగుదొడ్లు పాఠశాలల దుస్థితికి అద్దం పడుతున్నాయి..

కోసిగి, జూన్ 11, ప్రభాతవార్త చాలా పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేవు. పుస్తకాలు కూడా జిల్లాకు సరిగా రాలేదు.. యూనిఫారాలు జాడే లేదు..గతంలో సరఫరా చేసిన యూనిఫాం విద్యా సంవత్సరం ముగిసే వరకు పంపిణీ చేసారు. విద్యార్థులకు ఏటా ఎదురవుతున్న సమస్యలను పరిష్కారించడంలో పాలకులు విఫలమవుతున్నారు..జిల్లాలో 4485 ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలున్నాయి.. టిలో 3024 ప్రభుత్వ పాఠశాలల్లో సుమారు 4,08,264 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు.. వీరందరికి మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తున్నారు. ఇదిలా ఉంటే పాఠశాలల్లో అమలు చేస్తున్న భోజనంపై పర్యవేక్షణ కొరవడుతోంది. కొన్ని చోట్ల ఉపాధ్యాయుల కొరత ఉంది..అయితే ప్రస్తుతం చేపట్టిన ఉపాధ్యాయ బదిలీలలో అన్ని చోట్ల టీచర్లను నియమించవచ్చు..

వెంటాడుతున్న సమస్యలు: జిల్లాలోని అనేక పాఠశాలల్లో ప్రధాన సమస్యలు ఉన్నాయి..వంద నుంచి 120 పాఠశాలల్లో విద్యుత్ సదుపాయం కనిపించడం లేదు.. దాదాపు70 పాఠశాలలకు భవనాలు కూడా లేవు. 300 పాఠశాలలకు మంచినీరు సదుపాయం లేదు..ఇంకా 50 నుండి 100 దాకా పాఠశాలలకు మరుగుదొడ్లు లేవు. ఇవే కాకుండా 1500 పాఠశాలలకు ప్రహరీలు లేవు, పాఠశాలల్లో మరుగుదొడ్లు ఉన్నా శుభ్రం చేసుకునేందుకు నీటి సదుపాయం కల్పించలేదు..

ఇంకా అందని పూర్తిస్థాయి పుస్తకాలు: పాఠశాలలు ప్రారంభిస్తున్నా పాఠ్య పుస్తకాలు అరకొరగానే జిల్లాకు వచ్చాయి.. ప్రస్తుతానికి 40 శాతం నుండి 60 శాతం వరకు మాత్రమే జిల్లాకు పుస్తకాలు వచ్చినట్లు తెలుస్తోంది..ఇంకా మిగతావి బడులు

తెరిచే నాటికి వస్తాయని చెప్పారు కానీ, నేటికి అవి రాలేదని తెలుస్తోంది..ఇక ఇంగ్లీష్ మీడియం కూడా సరిపడ్డనన్ని రాలేదని తెలుస్తోంది..వచ్చిన పుస్తకాలు మండల కేంద్రాలకు బస్సుల ద్వారా సరఫరా చేసారు. కొన్ని తరగతులకు చెందిన పాఠ్యపుస్తకాలు అసలు రాలేదని విద్యాధికారుల ద్వారా తెలుస్తోంది..

దరి చేరని ఏకరూప దుస్తులు (యూనిఫాం): పాఠశాలలు ప్రారంభించే

• వివరాలు 2లో

జాతీయస్థాయి సీనియర్ ఉషు పోటీలు

కర్నూలు విద్య, జూన్ 11,ప్రభాతవార్త: ఈనెల 13 నుండి 19వరకు రాజస్థాన్ రాష్ట్రం జైపూర్‌లో జరిగే జాతీయస్థాయి సీనియర్ ఉషూ పోటీల్లో పాల్గొంటున్న జిల్లాకు చెందిన ఆరు మంది క్రీడాకారులు ఎంపికయ్యారని రాజ్యసభ మాజీ సభ్యుడు టీజీ వెంకటేష్ గృహం నందు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ విచ్చేసి క్రీడాకారులను అభినందిస్తు విజయంతో పతకాలతో తిరిగి రావాలని అనంతరం ఆరు కసాయం అందజేశారు. టి శ్రీనివాసులు మాట్లాడుతూ టీజీవి, టిజిబి స్పోర్ట్స్ ఆధ్వర్యంలో క్రీడాకారులు పోవడం జరుగుతుంది. కె కృష్ణవేణి, సి మహేశ్వరీ, జి శ్రావణి, డి చంద్రమౌలి, ఎం క్రాంతికుమార్, కె సురేష్, మాస్టర్ టి శ్రీనివాసులు, రాష్ట్రస్థాయి జట్టుకు కోచ్ ఎంపికయ్యారని జిల్లా ఉషు సంఘం కార్యదర్శి టి శ్రీనివాసులు తెలిపారు.

సూపర్ సిక్స్ లో మరో

ముఖ్యమైన హామీ..!

కర్నూల్ హాస్పిటల్ జూన్ 11 ప్రభాతవార్త : కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అవు తున్న సందర్భంగా రేపు తల్లులకు కానుక గా తల్లి కి వందనం రేపే తల్లికి వందనం నిధులు విడుదలకు కూటమి ప్రభుత్వ నిర్ణయం..67 లక్షల మందికి తల్లికి వందనం పథకం నిధులు రేపు ఖాతాల్లో జమ చేయనున్న ప్రభుత్వం.. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికీ తల్లికి వందనం ఇస్తామన్న మేనిఫెస్టో హామీ మేరకు పథకం అమలుకు నిర్ణయం..67,27,164 మంది విద్యార్థులకు పథకం వర్తింపుతల్లికి వందనం పథకం కింద రేపు తల్లుల ఖాతాల్లో రూ. 8745 కోట్లు జమ చేయనున్న ప్రభుత్వం1వ తరగతిలో అడ్మిషన్ పొందే పిల్లలు, ఇంటర్ ఫస్ట్ ఇయర్ లో చేరే విద్యార్థులకు కూడా తల్లికి వందనం అమలు అడ్మిషన్లు

మీరిచ్చిన మేజార్టీని మరువలేను.. రుణం తీర్చుకుంటా...!

- తాగు సాగు నీరు అందించడమే లక్ష్యం
- కబ్జాలు,దౌర్జాన్యాలను,ఆరాచకాలను సహించిలేదు
- కెడిసిసి బ్యాంకు చైర్మన్ డి. విష్ణువర్ధన్‌రెడ్డి

**కోడుమూరు,జూన్ 11, ప్రభాతవార్త ఃఃః

రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగంకు పతనం తప్పదు

– గోనెగండ్లలో వైసీపీ కార్యాలయం ప్రారంభం



గోనెగండ్ల,జూన్,11,ప్రభాతవార్త:
రాష్ట్రంలో రెడ్‌బుక్ రాజ్యాంగం నడుస్తుందని టీడీపీ నాయకులు రెడ్‌బుక్ పేరుతో అధికారులను,ప్రజలను బెదిస్తున్నారని ఇక ఆ పార్టీకి పతనం తప్పదని మాజీ ఎంపీపీ,మండల వైసీపీ కన్వీనర్ కృష్ణారెడ్డి అన్నారు.బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలో వైసీపీ పార్టీ కార్యాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన ప్రారంభించారు.ఈ కార్యక్రమంకు మండలంలోని పలు గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో కార్యకర్తలు హాజరయ్యారు.ఈ సందర్భంగా కృష్ణారెడ్డి,మాజీ జెడ్పీటీసీ కాశీరెడ్డి,మాజీ కన్వీనర్ దొరబాబు మాట్లాడుతూ కూటమీ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని మరచిందని ఇంటింటికి వచ్చి రేషన్ పంచే కార్యక్రమాన్ని రద్దు చేయడం దారణం అన్నారు.జగన్ చేపట్టిన పలు సంక్షేమ పథకాలను రద్దు చేయడం కూటమి ప్రభుత్వం తప్పిదం అని వారన్నారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు వెంకటరామిరెడ్డి,నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు మురళీనాయుడు,మార్కెట్ యార్డు మాజీ వైస్‌చైర్మన్ మన్సూర్,భాస్కర్‌రెడ్డి,గొవిందు,అరుణమ్మ, పేట అల్లాబకాష్,చికెన్ రాజా,కులుమాల మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, రవిరెడ్డి, ఉరుకుందరెడ్డి, రాయుడు, గంజల్లయ్య,పలు గ్రామాల కార్యకర్తలు పాల్గొన్నారు.

నందవరం శ్రీచౌడేశ్వరీ దేవాలయ ఏసి బదిలీ

బనగానపల్లె, జూన్ 11, ప్రభాతవార్తః

బనగానపల్లె మండలం నందవరం గ్రామంలోని శ్రీచౌడేశ్వరీదేవాలయ అసిస్టెంట్ కమిషనర్ కామేశ్వరమ్మ బదిలీ అయ్యారు. ఆమె సుమారు 16 నెలల పాటు ఇక్కడపనిచేసినుట్లు తెలిసింది. గత కొన్ని నెలల క్రితం చౌడేశ్వరీదేవాలయ బ్రహ్మోత్సవాలు విజయవంతంగా నిర్వహించారు. ఇలా ఉండగా గుంటూరు జిల్లా పొన్నూరులోని బావ నారాయణస్వామి దేవాయల రెగ్యులర్ అసిస్టెంట్ కమిషనర్ మహనంది దేవాలయ ఇంచార్జీగా పనిచేస్తున్న నల్లకాల్వ శ్రీనివాసరెడ్డిని నందవరం శ్రీచౌడేశ్వరీదేవాలయ రెగ్యుల్ అసిస్టెంట్ కమిషనర్‌గా నియమిస్తు ఉత్తర్వులు వెలువడ్డాయి.

గుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్య

మంత్రాలయం,జూన్ 11,ప్రభాతవార్త:

మంత్రాలయం మండలం మాధవరం పోలిస్ స్టేషన్ పరిధిలోని తుంగభద్ర రైల్వేస్టేషన్ సమీపంలో ఓగుర్తు తెలియని వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడినట్లు మాధవరం ఎస్ఐ విజయ్‌కుమార్ బుధవారం విలేకరులకు తెలిపారు.వివరాల మేరకు రైల్వేస్టేషన్ సమీపంలో ఉన్న ఆదాని విల్మర్ లిమిటెడ్ ఫ్యాక్టరీ వద్దవున్న చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. మృతిచెందిన వ్యక్తికి సుమారు 35సం.లు వయసు ఉంటుందన్నారు. బూడిదరంగు జీన్స్ పాంటు, టీషర్ట్ ధరించినట్లు తెలియ జేశారు. విఆర్ఓ పుష్పలత ఇచ్చినఫిర్యాదు మేరకు గుర్తుతెలియని శవంగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వెల్లడించారు.

విద్యార్థుల కిట్స్ విద్యాకేంద్రాలకు అందజేశాం

–విద్యాశాఖాధికారి నయంతుల్లా

చాగలమర్రి, జూన్ 11, ప్రభాతవార్త:

మండలంలోని 47 ప్రభుత్వ, ఎయిడెడ్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు సంబంధించిన పాఠ్యపుస్తకాలు, సమదుస్తులు నోట్‌బుక్స్, బ్యాగులు, బెల్టులు, తదితర కిట్స్‌ను సంబంధిత విద్యాకేంద్రాలకు అందజేశామని చాగలమర్రి ఎంఇఒ నయంతుల్లా తెలిపారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి 23,460 పాఠ్యపుస్తకాలు, 4914 సమదస్తులు, 27,916 నోట్‌పుస్తకాలు, 4914పుస్తకబ్యాగులు, బెల్టులు, తదితర విద్యాకిట్స్‌ను అందజేశామన్నారు. బూట్లు ప్రభుత్వం నుంచి సరఫరా అయిన వెంటనే పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు.

కోర్టు పరిధిలోని స్థలాలను ఆక్రమించరాదు

– మంత్రాలయం తహశిల్దార్ రవి

మంత్రాలయం,జూన్ 11,ప్రభాతవార్త:
మంత్రాలయం మండలంలోని అన్నిగ్రామాల్లో కోర్టు పరిధిలోని స్థలాలను ఆక్రమించరాదని,ఆక్రమిస్తే వారిపై చర్యలు తప్పవని మంత్రాలయం తహశిల్దార్ సల్కాపురం రవి అన్నారు.బుధవారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలో ఉన్న స.నం 238లో కోర్టులోకేసు వున్న జగనన్న కాలనీ స్థలంలో గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు జెసిబితో పనులు చేస్తున్నారని సమాచారం తహశిల్దార్ తెలుసుకున్నారు.ఆస్థలాన్ని పరిశీలించాలని ఆర్ఐ జనార్ధన్‌ను ఆదేశించారు.తహశిల్దార్ ఆదేశాల మేరకు ఆర్ఐ,విఆర్ఓ నరసప్పతో కలిసి స్థలాన్ని పరిశీలించారు.హైకోర్టు ఆదేశాల మేరకు ఈస్థలాన్ని ఆక్రమించకోరాదన్నారు.ఎవరైనా ఆక్రమిస్తే వారిపై ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని తహశిల్దార్ హెచ్చరించారు.

గూడూరు తాహశీల్దార్‌గా వెంకటేష్ నాయక్

గూడూరు,జూన్ 11, ప్రభాతవార్త ః

గూడూరు మండల తాహశీల్దార్‌గా వెంకటేష్ నాయక్ బుధవారం ఇక్కడ పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఇదివరకు ఇక్కడ పనిచేస్తున్న రామాంజినేయలు దేవనకొండకు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో కోడుమూరు నుంచి గూడూరుకు బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడారు. రెవెన్యూ పరంగా వచ్చే వాటిపై ప్రజలకు ఏ మాత్రం జాప్యం కాకుండా సేవలను అందిస్తానని తాహశీల్దార్ వెంకటేష్ నాయక్ తెలిపారు. మండలంలో ఆయా గ్రామాలల్లో పనిచేసే విఆర్వోలు విధుల పట్ల అశ్రద్ధ వహించరాదని, ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

ప్రజలకు విద్యుత్ సమస్య లేకుండా చూస్తాం

– కౌన్సిలర్ ఫయాజ్‌అహ్మద్ – విద్యుత్ పనులను పరిశీలించిన కౌన్సిలర్ ఫయాజ్‌అహ్మద్

ఆదోనిలీగల్, జూన్11, ప్రభాతవార్త;
ప్రజలకు విద్యుత్ సమస్య లేకుండా చూస్తామని మున్సిపల్ కౌన్సిలర్ ఫయాజ్‌అహ్మద్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం వార్డుల పరిధిలో ఏర్పాటు చేస్తున్న ట్రాన్స్‌ఫార్మర్ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని కాజీగడ్డ, ఎన్టీఆర్ కాలనీ, వెంకటేశ్వర కాలనీల్లో గత కొన్ని సంవత్సరాలుగా త్రీ ఫేస్ విద్యుత్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడేవారన్నారు. ఓల్టేజీ సమస్య కారణంగా ఫ్రిడ్జ్‌లు, మోటార్లు, ఇతర ఎలక్ట్రిక్ పరికరాలు సరిగా పనిచేసేవి కాదన్నారు. ఈ విషయంపై సంబంధిత విద్యుత్‌శాఖ, మున్సిపల్ అధికారులతో మాట్లాడి వార్డుల్లో మొదటి దశ కింద ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయించి విద్యుత్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడంతో కాలనీవాసులు కౌన్సిలర్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

సకాలంలో క్రాఫ్ లోన్‌లు రిన్యూ వల్ చేసుకోవాలి

గోనెగండ్ల,జూన్,11,ప్రభాతవార్త :
రైతులు సకాలంలో బ్యాంక్‌లో తీకుసున్న క్రాప్‌లోన్‌లను రిన్యూవల్ చేసుకోవాలని ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ నరేష్‌బాబు కోరారు.బుధవారం మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఎస్‌బీఐ బ్యాంక్ ఆవరణంలో రైతులకు వ్యవసాయ రుణాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా చీఫ్ మేనేజర్ నరేష్ బాబు మాట్లాడుతూ కొ త్త క్రాఫ్‌లోన్‌లు మార్టిగేజ్ లోన్‌లు,పోదుపురుణాలు,స్వయం సిద్ధరుణాలు,వ్యాపార రుణాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఖాతాదారులు ఓటీఎస్‌ద్వార వీలైనంత త్వరగా సెటిల్‌మెంట్ చేసుకోవాలని సూచించారు.పీఎంజేజేబీవై రూ.436 కే రూ.2లక్షల భీమా,పీఎంకే ఎస్బీవై రూ.20లకే రూ.2లక్షల భీమా సౌకర్యం చేసుకోవాలని కోరారు.అలాగే ప్రమాద భీమా పాలసీ ఏడాదికి రూ.2వేలు రోజుకు రూ.6లతో రూ.40లక్షల ప్రమాదభీమా,రోడ్డు ప్రమాదం,కరెంట్ షాక్,వరదలు, భూకంపాలు, పాముకాటు, తేలుకాటు, ఇలాంటి ప్రమాధాలు సంభవించినపప్పుడు నామినీకి రూ.40లక్షలు భీమా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో శివశంకర్,సద్దాం,ఉమర్,అక్బర్, బ్యాంక్ బీసీలు ప్రతాఫ్, నరసన్న, మాజీ సర్పంచ్ రహంతుల్లా.వీఓఏలు,రైతులు పాల్గొన్నారు.

నేడు పాఠశాలలు పునఃప్రారంభం

–అందని ప్రభుత్వ పుస్తకాలు –ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు

చాగలమర్రి, జూన్ 11, ప్రభాతవార్త
నూతన విద్యాసంవత్సరానికి గాను గురువారం పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. ప్రభుత్వపుస్తకాలు సకాలంలో అందక విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనలో ఉన్నారు. దీంతో ప్రైవేట్ పాఠశాలలు పుస్తక విక్రయశాలలుగా మారి భారీ ఎత్తున దండుకుంటున్నారు. ఉపాధ్యాయుల బదిలీల కౌన్సెలింగ్ ఓ ప్రక్క జరుగుతుండగా, మరో ప్రక్క విద్యార్థుల అడ్మిషన్లు ప్రారంభించనున్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను ఎక్కడ చేర్చాలి, ఎక్కడ చదివించాలి అనే సందిగ్ధంలో ఉన్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం పుస్తకాలు విక్రయిస్తూ వ్యాపారం చేస్తున్నా విద్యాశాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థి సంఘాల నాయకులు ప్రశ్నించినపుడు నామమాత్రంగా ప్రైవేటు పాఠశాలలను తనిఖీ చేసినట్లు ఫోటోలకు పరిమితమై తర్వాత పట్టించుకోకుండ వ్యవహరిస్తున్నారని మండల విద్యాశాఖ అధికారులపై విద్యార్థిసంఘాలు ఆరోపిస్తున్నాయి. జిల్లా విద్యాశాఖ అధికారులు పాఠశాలలో మౌలిక వసతులతో పాటు విద్యను బోధించే నిబద్ధత కలిగిన ఉపాధ్యాయులను ఏర్పాటుచేయాలని విద్యార్థి సంఘాలు డిమాండు చేస్తున్నాయి.

మోడల్‌స్కూల్ ఖాళీ సీట్లకు ధరఖాస్తు చేసుకోండి

వెలుగోడు, జూన్ 11, ప్రభాతవార్తః
వెలుగోడు ఏపీ మోడల్ స్కూల్‌లో మిగిలివున్న వివిధ తరగతుల సీట్ల కోసం ధరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ నళిని బుధవారం తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 2025-26 విద్యాసంవత్సరానికి 7వ తరగతిలో రెండు సీట్లు, 8, 9 తరగతుల్లో ఒక్కొక్కటి చొప్పున మరియు ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులు కూడ ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈధరఖాస్తు ఏపీఎంఎస్.సిఎఫ్ఎస్ఎస్ సైట్ నందు ఈనెల 10 నుంచి 20వ తేది వరకు అసక్తి గల విద్యార్థులు అన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

ఏరువాక పౌర్ణమి కర్షకుల పండుగ

చాగలమర్రి, జూన్ 11, ప్రభాతవార్త
ఏరువాక పౌర్ణమి పండుగ సహజంగా కర్షకుల పండుగ అని మండల వ్యవసాయాధికారి రంగనేతాజీ తెలిపారు. బుధవారం ఆయన చాలమర్రిలోని వర్షఋతువు ప్రారంభంలో వచ్చే ఏరువాక పౌర్ణమి సందర్భంగా స్థానిక రైతు గఫార్ పొలంలో దుక్కిదున్నే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రంగనేతాజీ మాట్లాడుతూ భూదేవిని నమ్ముకుని పంటలు పండించే రైతులు వర్ష ఋతువు ఆరంభంలో తొలకరి చినుకు కోసం ప్రార్థిస్తూ వర్షాలు సమృద్ధిగా కురవాలని, పంటు బాగా పండి దేశం సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ఏరువాకపౌర్ణమి రోజును జరుపుకొంటామన్నారు. ఈ ఏడాది వర్షాలు బాగా కురవాలని పంటలు బాగా పండాలని కోరుకుంటూ అందరు ఏరువాకపౌర్ణమి పండుగను ఆనందంగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువనాయకులు జెట్టికుమార్, ఎఇఓలు, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులు శాస్త్రవేత్తల సలహాలు పాటించాలి

కొత్తపల్లె, జూన్ 11, ప్రభాతవార్తః
శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించి పంటసాగుచేసుకోవాలని కెవికె శాస్త్రవేత్త రమణయ్య సూచించారు. ఆయన బుధవారం వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా కొత్తపల్లె మండలంలోని దుద్యాల గ్రామంలో రైతులతో సమావేశం నిర్వహించి రైతులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులు నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. పంటల దిగుబడికోసం రసాయనిక ఎరువుల వాడకం తగ్గించాలన్నారు. రసాయనిక ఎరువుల కన్న సేంద్రీయ ఎరువులు ఉపయోగించడం వల్ల నేల ఆరోగ్యాన్ని కాపాడినవారు అవుతారన్నారు. పంట అవశేషాలు కాల్చివేయకుండా కళ్లించి వేయడం వల్ల భూమిలో సేంద్రీయ కర్బనం పెరుగుతుంది. విత్తనశుద్ధితో తేగుళ్ళను నివారించవచ్చన్నారు. విత్తనాలను శుద్ధిచేయకుండా పంట ఎదుగుదల,దిగుబడి తగ్గి నష్టం వాటిల్లే ప్రమాదం ఉందన్నారు. ఈకార్యక్రమంలో మండల ఉద్యాన అధికారి చందన, ఉప సర్పంచ్ మన్సూర్ బాష, వ్యవసాయ విస్తరణాధికారి నాగశ్రీ, వ్యవసాయ సహాయకులు శేషు,వ్యవసాయ సిబ్బంది, గ్రామపెద్దలు మల్లారెడ్డి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

రూ.80 వేల కోట్లతో పోలవరం బనకచర్ల ప్రాజెక్టు

(మొదటి పేజీ తరువాయి) :

భాగంగా ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్, ఆర్ డబ్ల్యూ ఎస్ తదితర శాఖల ద్వారా 10 నెలల కాలంలోనే 2 294 పనులు చేపట్టేందుకు రూ. 2014 కోట్లు మంజూరు చేశామన్నారు.. ఇందులో కొన్ని పూర్తయ్యాయని, మరికొన్ని పురోగతిలో ఉన్నాయని మంత్రి తెలిపారు.. పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా 9 వేల 718 ఎకరాలు సేకరించి ఒర్వకల్లు మెగా ఇండస్ట్రియల్ హబ్ ను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. జైరాజ్ ఇస్పాత్ లిమిటెడ్ కంపెనీ 413.19 ఎకరాల్లో రూ.2938 కోట్ల పెట్టుబడితో నిర్మించిన ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్ ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు.. అలాగే 300 ఎకరాలలో డ్రోన్ కార్పొరేషన్, 1002.36 ఎకరాలలో పీవుల్ టెక్ కంపెనీ ద్వారా సెమీ కండక్టర్, బ్యాటరీ పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. రూ.320 కోట్లతో జియో మైసూర్ గోల్డ్ మైనింగ్ పరిశ్రమ ఏర్పాటు అవుతోందన్నారు.. రూ. 11 కోట్లతో టమాటో ప్రాసెసింగ్ యూనిట్ 77 ఎకరాల్లో ఎమ్మిగనూరు లో మెగా టెక్స్టైల్స్ పార్కు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముచ్చుమర్రి నుండి ఒర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ కు రూ.428 కోట్ల రూపాయలతో నీటి సరఫరా కోసం పైప్ లైన్ పనులు త్వరలో పూర్తి కానున్నాయన్నారు.. గ్రీన్ కో కంపెనీ ద్వారా 1680 మెగా వాట్ల సామర్థం కలిగిన పంప్డ్ స్టోరేజ్ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ త్వరలో ప్రారంభం కానుందన్నారు. 10 నెలల కాలంలోనే 7 వేల హెక్టార్లలో డ్రిప్ ఇరిగేషన్ లక్ష్యం కాగా, ప 5 వేల 653 హెక్టార్లలో డ్రిప్ ఏర్పాటు చేయడం జరిగింద న్నారు. హంద్రీ నీవా ప్రాజెక్టు కు బడ్జెట్ లో రూ.3,800 కోట్లు రూపాయలు కేటాయింపు చేశామంటే, రాయలసీమకు అందులోనూ కర్నూలు జిల్లాకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యత ఇందుకు నిదర్శనం అన్నారు. రాయలసీమ జిల్లాలకు హంద్రీనీవా ఒక జీవనాడి లాంటిదన్నారు.. అటువంటి హంద్రీనీవాకు గత 5 సంవత్సరాల ప్రభుత్వ పాలనలో ఒక్క రూపాయి కూడా ఖర్చు పెట్టలేదన్నారు.. మోటర్లకు సంబంధించినటువంటి కరెంట్ బిల్లులు కూడా గత ప్రభుత్వం చెల్లించలేదన్నారు.. గుంతలు లేని రోడ్ల నిర్మాణాలు, అమరావతి రాజధాని నిర్మాణం, సంక్షేమ కార్యక్రమాల అమలు, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం, 80 వేల కోట్ల రూపాయలతో పోలవరం బనకచర్ల నిర్మాణం చేయడం జరుగుతోందని, పోలవరం బనకచర్ల ప్రాజెక్టు పూర్తయితే రాయలసీమ సస్యశ్యామలం అవుతుందని మంత్రి తెలిపారు. తల్లికి వందనం కార్యక్రమం కింద ఎంతమంది బిడ్డలు ఉంటే అంతమందికి కూడా ఒక్కొక్కరికి 15 వేల రూపాయలు చొప్పున ఈ జూన్ నెలలోనే తల్లికి వందనం పథకాన్ని అమలు చేసి మీ అకౌంట్ ఖాతాలో జమ చేయనున్నామన్నారు.. అన్నదాత సుఖీభవ కింద 20 వేల రూపాయలు రైతు సాయం కూడా ఈ నెలలోనే ప్రారంభిస్తామన్నారు...

సబ్సిడి విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకొండి

క్రిష్ణగిరి,జూన్11,ప్రభాతవార్త:
సబ్సిడిపై వచ్చిన వేరుశనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని పత్తికొండ మార్కెట్‌యార్డు ఛైర్మన్ యస్.కె నబిసాహెబ్ అన్నారు.బుధవారం ఆలంకొండ గ్రామంలో సబ్సిడిపై వచ్చిన వేరుశనగ విత్తనాలను రైతులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం మొదలు అయి వర్షాలు సమృద్ధిగా పడుచున్నాయి.ప్రభుత్వం రైతుల అభ్యున్న తి కోసం సబ్సిడిపై వేరుశనగ విత్తనాలను క్వింటం రూ5580 ఇస్తున్నామన్నారు.ఈ అవ కాశంను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.వ్యవసాయ అధికారులు వెంకటేశు,కూ ర్మగిరి చెరువునీటి సంఘం ఛైర్మన్ బిళ్ల వెంకటేశ్వర్లు,బాలశ్రీనివాసులు,లక్ష్మీనారయణ తది తరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తి బైక్ ఢీ మహిళకు గాయాలు

అవుకు రూరల్, జూన్ 11,ప్రభాతవార్తః నంద్యాల జిల్లా బనగానపల్లె నియోజకవర్గం అవుకు మండలంలో గుర్తుతెలియని బైక్‌పై వెళ్తు సెగు లక్ష్మి అనే మహిళను ఢికోడనంతో తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు తెలిపిన వివరాల మేరకు తాడిపత్రి రోడ్డు నుండి బనగానపల్లె వైపు ఒక వ్యక్తి బైక్‌పై అతివేగంతో వెళ్తు సేగు లక్ష్మిని బలంగా ఢికోనిది. దీంతో ఆమెకు తలకు బలమైన గాయం కావడంతో స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించడం జరిగింది.

కొలిమిగుండ్లలో బాధ్యతలు చేపట్టిన తహశీల్దార్ శ్రీనివాసులు

కొలిమిగుండ్ల, జూన్ 11, ప్రభాతవార్తః
కొలిమిగుండ్ల మండలంలో బుధవారం ఉయ్యలవాడలో పనిచేస్తున్న తహశీల్దార్ ఎం శ్రీనివాసులు కొలిమిగుండ్ల తహశీల్దార్‌గా బదిలీ కావడం చేత బుధవారం కొలిమిగుండ్ల కార్యాలయంలో బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, విఆర్వోలు, డిప్యూటి తహశీల్దార్‌లు, ఆర్ఐలు ఆయనను పూలమాల, శాలువలతో సన్మానించారు.ఈకార్యక్రమంలో పాల్గొన్న వారు విఆర్వో ప్రసాద్, విఆర్వో నారాయణరెడ్డి, విఆర్వో సుబ్బరాయుడు, విఆర్వో గూడుబాయి మరియు సర్వేయర్లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

బడి గంటలు.. మోగే వేళ..!

(మొదటి పేజీ తరువాయి) : నాటికే విద్యార్థులకు ఏకరూప దుస్తులు (యూనిఫాం)లు పంపిణీ చేస్తామని పాలకులు, అధికారులు ప్రకటించారు. జిల్లాలో మూడు లక్షల ఏకరూప దుస్తులు అందజేయాల్సి ఉంది.. కానీ ఇప్పటి వరకు ఒక్క జత కూడా అందలేదు. గడిచిన విద్యా సంవత్సరంలో అయితే విద్యా సంవత్సరం ముగిసే వరకూ దుస్తులు పంపిణీ చేస్తూ వచ్చారు..కాగా రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను కల్పించడమే కాకుండ వారికి సంవత్సరానికి ఒక్కొక్కరికి తల్లికి వందనం కింద రూ.15వేలు చొప్పున నగదును అందజేస్తున్నట్లు ప్రకటించారు..

సర్కార్ బడులు బలోపేతం అయ్యేనా: ప్రభుత్వ పాఠశాలల భవిష్యత్తు డోలాయమానంగా మారింది. ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ఘననీయంగా ఉండేది..ఒక తరగతిలో విద్యార్థులను కూర్చో బెట్టడం కష్టంగా మారి ఒకే తరగతిని విభజించి(వేర్వేరు సెక్షన్‌లు) విద్యాభ్యాసం చేసిన రోజులున్నాయి..కానీ ప్రస్తుతం పాఠశాలల్లో పరిస్థితి అందుకు భిన్నంగా మారింది. పట్టుమని పదిమంది లేని తరగతి గదులు అనేకం. ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెడుతున్నా విద్యార్థులు మాత్రం ప్రైవేట్ పాఠశాలలకు పరుగులు తీస్తున్నారు. తల్లిదండ్రులు ప్రైవేట్ వ్యామోహంలో విద్యార్థులను ప్రభుత్వ బడులకు దూరం చేస్తున్నారు. ఫలితంగా ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య పలచబడుతోంది. ఇదే కొనసాగితే పాత రోజుల్లో మాదిరిగా కడు పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు విద్యకు దూరం వావాల్సిన పరిస్థితి నెలకొనే అవకాశం లేకపోలేదు. నిరుద్యోగులకు, ఉద్యోగ అవకాశాల సన్నగిల్లే ప్రమాదం ఏర్పడే అవకాశం ఉంటుందని విద్యావేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాభ్యాసం చేసిన అనేక మంది ఉన్నత స్థాయికి రాణించారు. పేద కుటుంబానికి చెందిన విద్యార్థులు సైతం ఉన్నత స్థాయి ఉద్యోగాలు సాధించుకున్న సంఘటనలు కోకొల్లలు.. కానీ గతంతో పోల్చితే మాత్రం ప్రస్తుతం విద్యార్థుల సంఖ్య ప్రభుత్వ పాఠశాలల కంటే ప్రైవేట్ పాఠశాలలోనే అధికంగా కనిపిస్తోంది.. ప్రైవేట్ పాఠశాలల సంఖ్య తక్కువగా ఉన్నప్పటికి విద్యార్థుల సంఖ్య మాత్రం సర్కారు బడుల్లో కంటే రెండింతలు ఎక్కువగా ఉన్నట్లు లెక్కల ద్వారా తెలుస్తోంది. ప్రభుత్వ పాఠశాలల్లో వంద శాతం ఉత్తీర్ణత, క్రీడల్లో ప్రోత్సాహం ఉన్నప్పటికీ విద్యార్థుల సంఖ్య పెరగడం కష్టతరంగా మారిందని చెప్పవచ్చు..కానీ కూటమి ప్రభుత్వం మాత్రం విద్యా రంగంపై ప్రత్యేక దృష్టి సారించి మేలైన విద్యను అట్టడుగు స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు అందించాలనే కృషి చేస్తోంది..మరీ దీంతోనైనా ప్రభుత్వ బడులు బలోపేతం అయ్యేనా అని విద్యావేత్తలు చర్చించుకుంటున్నారు..

రైతులను నిలువునా ముంచిన యుపిఎల్ యాజమాన్యం

- నకిలీ విత్తనాలుగా తేల్చిన ల్యాబ్ రిపోర్టు
- అన్వర్‌భాషపై కేసు నమోదుకు రంగంసిద్ధం
- రూ.10 లక్షలు నష్టపోయిన కౌలురైతులు

మంత్రాలయం,జూన్ 11,ప్రభాతవార్త: మండల పరిధిలోని పరమాన్‌దొడ్డి తాండ గ్రామానికి చెందిన పరమేష్‌నాయక్, గణపతి నాయక్ అనేరైతులను నిట్టనిలువునా మోసం చేసిన ఘటనలో యూపిఎల్ యాజమాన్యానిదే తప్పని తేలింది.ఈ ఇద్దరు కౌలురైతులు అన్వర్‌భాషష చెప్పిన మాయమాటలు నమ్మి సుమారు ఏడు ఎకరముల భూమిని కౌలుకు తీసుకొని మొక్కజొన్న పంటను పండించారు.రైతులకు నకిలీ విత్తనాలు అంటగట్టడంతో మొక్కజొన్న పంట అసలు పండలేదు.యాజమాన్యం నిరా ్వకంతో కౌలురైతులు సుమారు రూ.10 లక్షలు నష్టపోయారు. మాకు జరిగిన నష్టాన్ని ఎవరు భరిస్తారు అంటూ రైతులు యూపిఎల్ కంపెనీ ఏజెంట్ అన్వర్‌భాషను అడగడంతో నాకుసంబంధం లేదంటూ చేతు లెత్తేశాడు. రైతులు చేసేది ఏమీలేక మండల వ్యవసాయ అధికారులకు సమాచారం అందిం చారు. సమాచారాన్ని తెలుసుకున్న మండల వ్యవసాయాధికారి జీరా గణేష్ రైతులు సాగుచేసిన మొక్కజొన్న పంటను పరిశీలించారు.అన్వర్‌భాష రైతులకు నకిలీ విత్తనాలు అంటగట్టడంతోనే మాకు మొక్కజొన్న పంట పండలేదని రైతులు అధికారుల దృష్టికి తెలిపారు.మండల వ్యవసాయాధికారి ఏప్రిల్ 16వ తారీఖున వ్యవసాయ ప్రాంతీయ శాస ్త్రవేత్త డా.రామకృష్ణారావు, డా.వెంకటరమణలు ఆధ్వ ర్యంలో మొక్కజొన్న పంటను పరిశీలించారు. రైతులు సాగుచేసిన మొక్కజొన్న కంకులను, మొక్కజొన్నను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు తరలించారు. అయితే ఈమొక్కజొన్న విత్తనాలు నకిలీవిగా శాస్త్రవేత్తలు తేల్చారు.యూపిఎల్ ఏజెంట్ అన్వర్‌భాషపై కేసు నమోదు చేయాలి ్సందిగా అధికారులు మాధవరం పోలీసులకు సమాచారం అందించారు.అయితే గతనాలుగు రోజులుగా అన్వర్‌భాషకు పోలిస్ అధికారులు ఫోన్‌లు చేసినా అన్వర్‌భాష మాత్రం ఫోన్‌లు లిఫ్ట్‌చేయలేదు. ఎవరైతే నాకేంటి అన్నచ ందంగా అన్వర్‌భాష వ్యవహరించారు. ఎట్టకేలకు బుధవారం అన్వర్ భాషను అధికారులు మాధవరం పోలిస్ స్టేషన్‌కు తీసుకువచ్చారు. రైతులను నిలువునా మోసంచేసిన కేసులో అన్వర్‌భాషను రిమాండ్‌కు తరలిస్తారా లేక అధికారులు రైతులకు న్యాయం చేస్తారా వేచిచూడాల్సిందే.

యోగాపై విస్తృత అవగాహనా సదస్సులు

నంద్యాల, జూన్ 11, ప్రభాతవార్త ప్రతినిధి: యోగాంధ్రలో భాగంగా నంద్యాల జిల్లాలో హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్సిస్ట్యూట్ శ్రీరామచంద్రమిషన్ అధ్వర్యంలో యోగాపై అవగాహన సదస్సులు విస్తృతంగా నిర్వహిస్తున్నారు. వివిధ ప్రాంతాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో శ్రీరామచంద్రమిషన్ మేనేజర్ శ్రీనివాసులు, యోగామాస్టర్ ఆశ, శ్రీరామసుబ్బయ్య, డా.వసంతలు పాల్గొన్నారు. బుధవారం పోలీసుశాఖ ఆధ్వర్యంలో పేరేడ్‌గ్రౌండ్, ఆర్‌టిసి కాలనీ, తదితర ప్రాంతాల్లో నిర్వహించారు. పోలీసుశాఖలో ప్రతినిత్యం విధినిర్వహణలో ఒత్తిడికి గురికాకుండ, నిరుత్సాహం చెందకుండ విధినిర్వహణలో చురుకుగా పనిచేయడంతో పాటు సంపూర్ణఆరోగ్యసాధనకు పోలీసు అధికారులందరు నిత్యజీవితంలో యోగాలో భాగస్వామ్యులు కావాలని రామచంద్రమిషన్ మేనేజర్ శ్రీనివాసులు సూచిస్తున్నారు. యోగావల్ల జీవితంలో మార్పులు జరుగుతాయన్నది ప్రతి ఒక్కరు విశ్వసించాలని ఆయన తన సందేశంలో తెలియజేశారు. ఈ కార్యక్రమం జిల్లా ఎస్‌పి అధిరాజ్‌సింగ్ రాణా ఆధ్వర్యంలో నిర్వహించడం ఎంతో ఆనందంగా ఉందని యోగామాస్టర్, మేనేజర్ శ్రీనివాస్‌లు కొనియాడారు. తమ సంస్థ ఎల్లప్పుడు ధ్యానం, యోగాపట్ల అవగాహన కల్పించేందుకు జిల్లావ్యాప్తంగా పోలీసు సిబ్బందికి, ప్రజలకు ఎల్లవేళలా సహకరిస్తామన్నారు. 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఈనెల 21న భారీగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరు భాగస్వామ్యులు కావాలని వారు పిలుపునిచ్చారు.

ఇంటర్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి దరఖాస్తుల అహ్వానం

రుద్రవరం, జూన్ 11, ప్రభాతవార్త: రుద్రవరం ఆదర్శపాఠశాల నందు 6,7,8.9 ఇంటర్ మొదటిసంవత్సరంలో మిగిలిన సీట్ల ప్రవేశాలకు నోటిఫికేషన్‌ను విద్యాశాఖ విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ సంగెపునాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 6,7,8.9 ఇంటర్ మొదటిసంవత్సరంలో ప్రవేశం పొందాలి అనుకున్న వారు ఈనెల 20వ తారీఖులోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని తర్వాత దరఖాస్తుఫారంను స్కూల్ నందు సబ్మిట్ చేయాలన్నారు. ఈనెల 23న ప్రవేశపరీక్ష ఉంటుందన్నారు. ఆసక్తి ఉన్నవారు 6,7,8.9 ఇంటర్ మొదటిసంవత్సరంలో మిగులు సీట్ల కొరకు ఆన్‌లైన్ వెబ్‌సైట్ నందు హెచ్‌టిటిపిఎస్://ఎపిఎంఎస్.ఎపిసిఎఫ్‌ఎస్‌ఎస్‌ను సందర్శించి దరఖాస్తును ఆన్‌లైన్‌లో సబ్మిట్ చేయాలన్నారు. పూర్తి వివరాలకు ఆదర్శపాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయబృందం, సిబ్బందిని సంప్రదించాలన్నారు. ఇంకా వివరములు కావలసిన వారు ప్రిన్సిపాల్ సెల్‌నెంబరు 9849215838ను సంప్రదించాలని సంగెపునాగేశ్వరరావు కోరుతున్నారు.

పాములపాడు వ్యవసాయ అధికారిగా ఎన్‌వి మహేశ్వర్‌రెడ్డి బాధ్యతలు

పాములపాడు రూరల్, జూన్ 11, ప్రభాతవార్తః పాములపాడు వ్యవసాయ అధికారిగా ఎన్‌వి మహేశ్వర్‌రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇది వరకు పాములపాడులో పనిచేస్తున్న ఫణిశ్వర్‌రెడ్డి బదిలీపై నందికోట్కూర్ ఏవో టిఏగా బదిలీ కాగ, ఆయన స్థానంలో ఎమ్మినూరు అర్బన్‌లో విధులు నిర్వహిస్తున్న మహేశ్వర్‌రెడ్డి, పాములపాడు ఏవో బాధ్యతలు చేపట్టారు. మహేశ్వర్‌రెడ్డి సిబ్బందితో సమావేశమయి మండలంలోని విస్తీర్ణం, రైతు భరోసా కేంద్రాల పనితీరు, భూసార పరీక్షలు, మండలప్రధాన పంటలు వివిధ అంశాలపై సమీక్షించారు. అనంతరం మండలంలోని పెస్టిసైడ్స్ అండ్ ఫర్టిలైజర్ అసోసియేషన్ నాయకులు రామస్వామి, మధుసూదన్‌రావు, మోహన్‌రెడ్డి, కిరణ్, నవీన్, బదిలీపై వెళ్లిన ఏవోను, నూతనంగా బాధ్యతలు తీసుకున్న ఏవోలను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

వార్తకు స్పందన

- కాల్వలు నిర్మించారు... చెత్తను తొలగించడం మరిచారు కథనానికి స్పందించిన అధికారులు

నంద్యాల టెక్నో, 11 జూన్, ప్రభాతవార్త: వార్త దినపత్రికలో ఈనెల 10వ తేది మంగళవారం ప్రచురితమైన "కాల్వలు నిర్మించారు... చెత్తను తొలగించడం మరిచారు.." శీర్షికతో వెలువడిన కథనానికి స్పందించిన అధికారులు బురద, చెత్తను తొలగించి మురుగునీరు వెళ్లేందుకు చర్యలు చేపట్టారు. నంద్యాల మండలం చాపిరేవుల గ్రామంలోని ఎస్సీ కాలనీలో కాల్వలు నిర్మించినా మురుగునీరు వెళ్లేందుకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. దీంతో కాలనీవాసులు సమస్యను గురించి వార్త ప్రతినిధికి తెలిపారు. సమస్య గురించి వార్త దినపత్రికలో కథనం ప్రచురితం కావడంతో స్పందించిన అధికారులు సత్వరమే మురుగునీరు వెళ్లేలా సిబ్బందితో బురదను, చెత్తను తొలగించారు.

జటూరులో ఉచిత కంటి పరీక్షలు

పాములపాడు, జూన్ 11, ప్రభాతవార్త్ః మండలంలోని జూటరు గ్రామంలో సుశీల నేత్రాలయం అండ్ సాయి ఎడ్యుకేషన్ సొసైటి వారి ఆధ ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. డాక్టర్ తులసికుమార్, నాగార్జున, వెంకటాచలం దాదాపుగా 80 మందికి పరీక్షలు నిర్వహించగా 13 మందిని అపరేషన్‌కు రెఫర్‌చేశారు. వీరికి ఎలాంటి ఖర్చులు లేకుండా ఆరోగ్యశ్రీ కింద ఉచితంగా అపరేషన్ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు అబ్దుల్ హాఫిజ్, నాయకులు రామకృష్ణాలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్ట రీత్యానేరం

-ఐసిడిఎస్ ఆద ్వరర్యంలో కిశోర బాలికలకు అవగాహన

పాములపాడు, జూన్, 11, ప్రభాతవార్తః బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం ఎంపీడిఓ చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ఎంపీడిఓ కార్యాలయం నందు కిశోర బాలికలకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఎంపీడిఓ చంద్రశేఖర్, హెల్త్ ఎడ్యుకేటర్ మల్లిఖార్జున సూపర్‌వైజర్ లలితా ప్రభావతి, కిశోర బాలికలకు చట్టాలపై, వ్యక్తిగత పరిశుభ్రతపై సమాజంలో బాలికల హక్కులు, లైంగిక వేదింపుల నుండి రక్షించుకోవడం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. లైగింక వేదింపులకు గురయినప్పుడు బాలికలు ఫోక్సో కేసు పెట్టవచ్చన్నారు. ప్రతి బాలిక తప్పనిసరిగా చదువుకోవాలని సూచించారు. రక్తహీనతను అధిగమించేందుకు పౌష్టికాహారం తీసుకోవాలని సచనలుచేశారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శివలక్షి , నాగమద్దమ్మ, నాగమణి, నాగమ్మ,చెన్నమ్మ,కిశో ర బాలికలు పాల్గొన్నారు.

రహదారి పనులను తనిఖీ చేసిన ఎంపిడిఓ

రుద్రవరం, జూన్ 11, ప్రభాతవార్త: మండలకేంద్రమైన రుద్రవరంలో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం క్రింద చేపట్టిన రహదారి పనులను ఎంపిడిఓ భాగ్యలక్ష్మి బుధవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తగిన సూచనలు అందించారు. కూలీలకు సంబంధించి హాజరు, మస్టర్లను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇసి సుబ్బన్న, టిఏ. నాగేంద్ర, తదితరులు పాల్గొన్నారు.

కలుగొట్లల్లో ఏరువాకపౌర్ణమి

కోవెలకుంట్ల, జూన్ 11,ప్రభాతవార్త: ఖరీప్ సీజన్ అరంభము కావడము తొలకరి చిరుకులుపడటముతో రైతులు ఏరువాకపౌర్ణమి ఘనంగా జరుపుకున్నారు. అందులో బాగంగా కోవెలకుంట్ల మండలంలోని కలుగొట్ల గ్రామంలో ఎఓ నిరంజన్ యాదవ్ నేతృత్వము రైతులు నాగలి పట్టి పొలం దున్నారు. ఈసందర్భముగా ఎఓ మాట్లాడుతూ ఈ ఏడాది పుష్కలంగా వర్షాలు కురుస్తున్నాయని రైతులు ఖరీప్‌లోనే పంటలు సాగు చేసి మంచి దిగబడులు పొందాలని కోరారు.

పిల్లలకు బడిబాట బంగారు బాట

-బ్రహ్మానందచారి

బనగానపల్లె, జూన్ 11,ప్రభాతవార్తః బనగానపల్లె మండలం పలుకూరు గ్రామంలో శ్రీజెకెఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు శ్రీజెఎస్‌ఎస్ బ్రహ్మానందాచారి ఆద్వర్యంలో జిల్లా పరిషత్ పాఠశాల యందు బడిబాట విశిష్టతపై కరపత్ర ఆవిస్కరణ పంపిణి, బాలకార్మికుల నిర్మూలనపై సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా కరపత్రాన్ని ఆవిస్కరించారు. ఈసందర్భంగా బ్రహ్మానందాచారి మాట్లాడుతూ మీ పిల్లలకు బడిబాటే బంగారు బాట అని మీరు మీ పిల్లలను చదివిస్తే మీరు ఆస్తులు ఇచ్చిన దానికంటే ఎక్కువ అని అలాగే ప్రభుత్వ పాఠశాలలను ప్రొత్సహించాలని తెలిపారు. ప్రభుత్వం కల్పించే సదుపాయాలను వివరించారు. అందరి సహకారంతో బాలకార్మిక వ్యవస్థ వల్ల కలుగు నష్టాలను చదువుకుంటే కలిగే లాభాలు ఆయన వివరించారు. ఈసదస్సును ఉద్దేశించి చంద్రశేఖరాచారి, శ్రీనివాస్‌యాద్, మెడికల్‌స్టోర్ మద్దయ్యలు చదువుకు యొక్క విశిష్టత గురించి వివరించారు. ఈకార్య క్రమంలో చంద్రశేఖర్‌యాదవ్, శ్రీనివాసయాదవ్, మెడికల్ స్టోర్ మద్దయ్య, సుబ్బయ్య,నరేష్, అనేక మంది గ్రామస్థులు పాల్గొన్నారు. అనంతరం బడిబాట కరపత్రాలు బ్రహ్మానందాచారి పంపిణి చేశారు.

ఎస్ జి ఎఫ్ అండర్ 14 17 19 అథ్లెటిక్ సెలక్షన్స్

కర్నూల్ హాస్పిటల్, జూన్ 11, ప్రభాతవార్త: ఈరోజు ఉదయం 10 గంటలకు స్థానిక బికాంప్ బాలికల కళాశాల నందు జిల్లా స్థాయి సీనియర్ మెన్ అండ్ విమెన్ అథెరటిక్ ఛాంపియన్షిప్ సెలక్షన్స్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సెల్ అధ్యక్షులు జి సురేంద్ర గారు మరియు ఎస్జీఎఫ్ అండర్ 14 17 మరియు 19 మాజీ కార్యదర్శి హర్షవర్ధన్ గిడ్డయ్య ప్రారంభించారు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన లక్ష్మయ్య మాట్లాడుతూ స్పోర్ట్స్ కోట మూడు శాతం ఉపయోగించుకోవాలని కోరారు అదేవిధంగా ముఖ్య అతిథి సురేంద్ర మాట్లాడుతూ మంచి అలవాట్లతో జీవనం సాగించి చదువులో రాణించి ఉద్యోగాల్లో స్థిరపడాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో గిడ్డయ్య మరియు బిర్లా శీను మరియు ఇతర వ్యాయామ అధ్యాపకులు పాల్గొన్నారు ఇక్కడ సెలెక్ట్ అయిన క్రీడాకారులు 14 15 తారీకులలో ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరుగు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని బిర్లా శీను పేర్కొన్నారు 18 సంవత్సరాలు ఎక్కువ ఉన్నవాళ్లు పార్టిసిపేట్ చేశారని పేర్కొన్నారు

బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరం

- తెర్నెకల్ సర్పంచ్ మొగతాల్ అరుణ్‌కుమార్

దేవనకొండ, జూన్11, ప్రభాతవార్త; బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, ఎవరూ చేయరాదని, ప్రోత్సహించరాదని తెర్నెకల్ గ్రామ సర్పంచ్ మొగతాల్ అరుణ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం మండలంలోని తెర్నెకల్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో కిశోర వికాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికలకు 18 యేళ్లు నిండిన తర్వాతనే వివాహాలు చేయాలన్నారు. బాలికలను బాగా చదివించాలని, చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమన్నారు. బాలల హక్కులు, చట్టాల గురించి పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- నూతన తహసీల్దార్ రామాంజనేయులు

దేవనకొండ, జూన్11, ప్రభాతవార్త; ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని దేవనకొండ మండల నూతన తహసీల్దార్ రామాంజనేయులు పేర్కొన్నారు. బుధవారం ఆయన నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను సాధారణ బదిలీల్లో భాగంగా గూడూరు తహసీల్దార్ కార్యాలయం నుంచి దేవనకొండకు బదిలీపై రావడం జరిగిందన్నారు. రెవెన్యూ సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా తనదృష్టికి తీసకుఉరావాలన్నరు. మధ్య దళారులను ఆశ్రయించి మోసపోరాదన్నారు. మండలంలోని వీఆర్వోలు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను పరిష్కరించాలన్నారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. నూతన తహసీల్దార్‌కు ఆర్ఐ విజయ్‌భాస్కర్, వీఆర్వోలు దాదావలి, ఆనంద్‌కుమార్‌తో పాటు రెవెన్యూ సిబ్బంది పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పలు ఓపి విభాగాల సర్ప్రైజ్ విజిట్

: ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు

కర్నూల్ హాస్పిటల్ జూన్ 11 ప్రభాతవార్త; కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల పలు ఓపి విభాగాలైన మెడికల్, డెంటల్, ఈఎన్టీ, జనరల్ సర్జరీ, మరియు ఎమర్జెన్సీ విభాగాలకు సర్ప్రైజ్ విజిట్ చేసి ఆసుపత్రికి వచ్చే పేషెంట్లు రిజిస్టర్ మరియు ఈ హాస్పిటల్ మాడ్యూల్ డేటా ఎంట్రీ, వైద్యులు సమయపాలన పై ఆరా తీశారు అనంతరం ఆసుపత్రి వైద్యులు సమయపాలన పాటించాలని లేనియెడల చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం ఓపిలకు వచ్చే పేషెంట్లు రిజిస్టర్ ను పరిశీలించి ఈ హాస్పిటల్ లో పేషెంట్లు సంబంధించిన మాడ్యూల్ ఎంట్రీ అయ్యేటట్లు చూసుకొని ఏది మిస్ కాకుండా పక్కడ్బందీగా అమలు అయ్యేటట్టు చూసుకోవాలని ఆదేశించారు. ఆస్పత్రిలోని ఎమర్జెన్సీ విభాగానికి సర్ప్రైజ్ విజిట్ చేసి ఈ హాస్పిటల్ మాడ్యూల్ లో ఒపి మరియు ఐపి ఎంట్రీ అయ్యేటట్లు చూసుకోవాలి అని అన్నారు. అనంతరం క్యాజువాలిటీకి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు ఆదేశించారు.ఆసుపత్రిలోనీ అన్ని విభాగాలలో ఈ హాస్పిటల్ ఓపి మరియు ఐ పి కి సంబంధించిన ఈ మడ్యూల్ ఎంట్రీస్ కంపల్సరీ అయ్యేటట్టు చూసుకోవాలి అని హెచ్వోడీలకు ఆదేశించారు. ఈ కార్యక్రమానికి ఆసుపత్రి , డా.వెంకటేశ్వరరావు, జనరల్ మెడిసిన్ హెచ్ ఓ డి, డా.రాజశేఖర్, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.కిరణ్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించండి..

ఆదోని జూన్ 11 ప్రభాతవార్త: జర్నలిస్ట్ సమస్యల పరిష్కరించాలనిఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్సు ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) గౌరవ దక్షిణ నాగరాజు అధ్యక్షులు బసవరాజు అన్నారు రాష్ట్ర ఫెడరేషన్ నాయకుల పిలుపు మేరకు బుధవారం ఆదోని పట్టణ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్సు ఫెడరేషన్ (ఎపిడబ్ల్యుజెఎఫ్) ఆధ్వర్యంలో బుధవారం స్థానిక టీడీపీ ఇంచార్జ్, మాజీ శాసనసభ్యులు మీనాక్షి నాయుడుకు జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి డిమాండ్స్ డే పాటిస్తూ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లేందుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ గౌరవ అధ్యక్ష, అధ్యక్షుడు నాగరాజ్, బసవరాజ్, ఉపాధ్యక్షులు ఉరుకుందప్ప, విజయ్ మాట్లాడారు. జర్నలిస్టులకు ఇళ్లస్థలాల కేటాయింపు సమస్య చాలాయేళ్లుగా అపరిష్క ృతంగా ఉందని, ఎన్నికల సమయంలోనే జర్నలిస్టులకు ఇంటి స్థలం కేటాయిస్తామని ప్రణాళికలో ప్రకటించడంతో అందరూ ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారన్నారు. వారికి స్థలాల కేటాయింపు చేయడంతో పాటు అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్లస్థలాలు కేటాయించేందుకు వీలుగా ప్రభుత్వం తగిన ఉత్తర్వులు జారీ చేయాలని తెలిపారు. ఇళ్లు కట్టుకునేందుకు తగిన ఆర్థిక సహాయం అందించాలని కోరారు. అదేవిధంగా మీడియా కమిషన్ ఏర్పాటుచేయాలని, ప్రజాస్వామిక దేశమైనప్పటికీ జర్నలిస్టుల ఉద్యోగ భద్రత, జర్నలిస్టులకు ప్రభుత్వాలు పెన్షన్ పథకాన్ని అమలు చేయాలన్నారు. అంతేకాకుండా అక్రిడిటేషన్ కమిటీలో ఎపిడబ్ల్యుజెఎఫ్, ఎపిబిజెఎలకు ప్రాతినిధ్యం కల్పించాలని, జర్నలిస్టులపై జరిగే దాడులను అరికట్టేందుకు వీలుగా రాష్ట్రంలో హెంశాఖ మంత్రి నేతృత్వంలో హైపవర్ కమిటీ, జిల్లాలో ఉన్నత పోలీసు అధికారులతో కూడిన కమిటీలు వేయాలని అన్నారు. వర్కింగ్ జర్నలిస్టు వెల్ఫేర్ ఫండ్కు 50 కోట్ల రూపాయలను కేటాయించాలని, మీడియా అకాడెమీ బలోపేతం చేయాలని, జర్నలిస్టుల అవార్డులు, కార్మిక బీమా సదుపాయం వర్తింపజేయాలని తెలిపారు. జర్నలిస్టుల ఆరోగ్యబీమా కొనసాగేలా చూడాలని, జర్నలిస్టుల ఆదాయాలు అతిస్వల్పంగా ఉందని తెల్ల రేషన్ కార్డులు లేకపోయినప్పటికీ ఆరోగ్యబీమా పథకం కార్డులు జారీ చేయాలని తెలియజేశారు. జర్నలిస్టుల వృద్ధాశ్రమ ఏర్పాటు, వర్కింగ్ జర్నలిస్టులకు అందరికి అక్రిడేషన్ కార్డుల మంజూరు చేయాలని కోరారు. పై సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం దృష్టికి తీసికెళ్ళి తగిన విధంగా స్పందించి పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో సభ్యులు బీమా, తిమ్మప్ప, చంద్ర, మురళి, వీరేష్, రఘునాథ్ రెడ్డి, యువరాజ్, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరులో అలరించిన నాదస్వర డోలు వాయిధ్యాల కచేరి

: డోలు వాయిధ్య విదా ్వన్ నందికుంట తిరుపతయ్యకు బంగారు కంకణంతో ఘన సన్మానం

నందికొట్కూరుటౌన్, జూన్ 11, ప్రభాతవార్త : నందికొట్కూరు పట్టణంలోని బ్రహ్మంగారిమఠం ప్రాంతం బుధవారం సాయంత్రం నాదస్వర డోలు వాయిధ్యాల కచేరితో మారుమ్రోగింది. డోలు విద్యాదాన కర్త డోలు వాద్య, లయ, జ్ఞాన జ్యోతి, అంధ్ర స్టార్ అవార్డు గ్రహీత, అల్ ఇండియా రేడియో, టీవి ఏ-గ్రేడ్ అర్టిస్టుగా గుర్తింపు పొందిన ప్రముఖ డోలు విధ్వాంసులు నందికుంట తిరుపతయ్యను అయన శిష్య బృందం ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా వందల సంఖ్యలో డోలు కళాకారులు నిర్వహించిన కచేరి పట్టణ ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. నందికొట్కూరుతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల నుంచి వచ్చిన తిరుపతయ్య శిష్యులు నిర్వహించిన కచేరి అద్యంతం అలరించింది. ఎన్నడూ లేని విధంగా భారీ ఎత్తున నిర్వహించిన ఈ కచేరిలో పాల్గొన్న వారంతా డోలు వాయిద్యానికి తన్మయత్వం పొందారు. సభాధ్యక్షులు ఎల్‌వి చెన్నారావు అధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తిరుపతయ్యకు బంగారు కంకణం తొడిగి అయన శిష్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా తిరుపతయ్య మాట్లాడుతూ ఏ రంగంలో రాణించాలన్నా సాధన చాలా ముఖ్యమని, నేటి పోటీ యుగంలో రాణించాలంటే కాలంతో పాటు పరుగెత్తాలని, కాలానుగుణంగా చెవులకు ఇనసొంపైన శబ్దం పలికించాలని శిశ్యులకు సూచించారు. నేటి కంప్యూటర్ యుగంలో ఎన్ని వాయిధ్యాలు వచ్చినా డోలుకు ఉన్న స్థానం ప్రత్యేకమైనదన్నారు. గ్రామీణ ప్రాంతం నుంచి ప్రారంభమైన తన డోలు వాయిధ్యాన్ని అంచెలంచెలుగా విస్తరించడంతోనే అల్ ఇండియా స్థాయిలో తనకు ఈ గుర్తింపు దక్కిందన్నారు. తరాలు మారినా, వాయిధ్యంలో అధునాతన పరికరాలు వచ్చినా డోలు శబ్దానికి చావు లేదన్నారు. ఈ కార్యక్రమంలో తరిగోపుల నారాయణ, అల్లూరి పెద్ద రత్నం, బజాజ్ రంగస్వామి, వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వాయిధ్య కళాకారులు పాల్గొన్నారు.

ప్రథమనంది దేవస్థానం అభివృద్ధికి కృషి చేస్తా

– రాష్ట్రమంత్రి ఎన్ఎండి.ఫరూక్

నంద్యాల, జూన్ 11, ప్రభాతవార్త ప్రతినిధి

నంద్యాల ప్రథమనంది దేవస్థానం అభివృద్ధికి తనవంతు సహాయసహకారాలు అందిస్తానని రాష్ట్రన్యాయశాఖ,ముస్లింమైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి.ఫరూక్ అన్నారు. ఆయన బుధవారం దేవస్థానం ఆవరణంలో కొత్తగా నిర్మిస్తున్న వంటశాలకు శంకుస్థాపనచేశారు. నూతన బోరు ఏర్పాటుతో పాటు అసంపూర్తిగా ఉన్న గదుల నిర్మాణానికి మంత్రి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎండి.ఫరూక్ మాట్లాడుతూ నవనందుల్లో మొదటిదైనా ప్రథమనంది దేవస్థానానికి సుమారు 10ఎకరాల స్థలం ఉందన్నారు. గతంలో భక్తులు దేవస్థానానికి వచ్చేందుకు శ్యామకాలువపై బ్రిడ్జిలేక పోవడం. సరైన దారి లేకపోవడంతో భక్తుల సంఖ్య స్వల్పంగా ఉండేదన్నారు. దాతలు ముందుకు రావడం,ప్రభుత్వ అధికారుల సహకారంతో అభివృద్ధి చోటుచేసుకుందన్నారు. ఇట స్పందిస్తూ 2010 నుంచి నేటివరకు కళ్యాణమండపం నిర్వాహకుల నుంచి దేవస్థానానికి ఆదాయం లేదని ఇటీవల కోర్టు 2010 నుంచి 2025వరకు దేవస్థానానికి తగిన మొత్తంలో చెల్లించి ఇక నుంచి బహిరంగవేలం ద్వారా దేవస్థానంనకు రుసుం చెల్లించాలని ఉత్తర్వులు ఇచ్చిందని, త్వరలో సాధ్యం చేసుకుంటామని తెలిపారు. అనంతరం ప్రథమనందీశ్వరస్వామికి మంత్రి, ఫిరోజ్, ఇతర అతిథులు పూజలు, అభిషేకం జరిపారు. వేదపండితులు అతిథులను ఆశీర్వదించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు చలంబాబు మాట్లాడుతూ మహానంది క్షేత్రంలో బండలాగుడుపోటీలు లేకుంటే భక్తుల సంఖ్య తగ్గిపోతుందన్నారు. మంత్రి ఫరూక్ చొరవ చూపి ఎద్దులకు ఎలాంటి గాయాలు కాకుండ పోటీలు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామని న్యాయస్థానానికి హామీ ఇచ్చి యదావిధిగా పోటీలు కొనసాగడంతో రాష్ట్రస్థాయిలో మహానంది ఎద్దుల పండుగ పోటీలు పేరు

గడించాయన్నారు. కార్తీకమాసం చివరిరోజు అమవాస్య రోజున దేవస్థానంలో దాతల సహకారంతో ఎద్దులబండలాగుడు పోటీలను నిర్వహించేందుకు కృషి చేస్తామని, అభివృద్ధికి దాతలు సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో తెలుగుయువత నాయకులు ఫిరోజ్, కౌన్సిలర్లు శ్యాంసుందర్‌లాల్, శ్రీదేవి, కమీషనర్ నిరంజన్‌రెడ్డి, అసిస్టెంట్ కమీషనర్ దాస్, దేవస్థానం మాజీ చైర్మన్ ప్రసాద్, ఆర్యవైశ్యసంఘం జిల్లా అధ్యక్షుడు శాంసుందర్ గుప్త, దేవస్థానం అభివృద్ధికమిటీ సభ్యులు రామశివారెడ్డి, శ్రీనివాసరెడ్డి, రజనీకాంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, వరప్రసాద్, నరసింహులు, సుధాకర్, రమణ, యుగంధర్‌రెడ్డి, రామక్రిష్ణారెడ్డి ఈశ్వరరెడ్డి, శివారెడ్డి ఆచారి, తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువులతోనే అధిక దిగుబడులు..!

: జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి

పెద్దకడబూరు జూన్ 11 ప్రభాతవార్త : కృషి విజ్ఞాన కేంద్రం బనవాసి వారి ఆధ్వర్యంలో బుధవారం మండల పరిధిలో హనుమాపురం గ్రామంలోని రైతు సేవా కేంద్రం నందు వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు శాస్త్రవేత్తలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి మాట్లాడుతూ భూసారం పెంచుకొనుటకు రైతులు ఎక్కువగా సేంద్రియ ఎరువులు నువాడాలన్నారు ఈ ఎరువుల ద్వారానే అధిక దిగుబడులు పొందవచ్చు అన్నారు ఐఐఎంఆర్ శాస్త్రవేత్త సంగప్ప గారు మాట్లాడుతూ చిరుధాన్యాల సాగుని పెంచుకోవాల్సిందిగా రైతులని ఆదేశించారు మరియు వివిధ రకాల చిరుధాన్యాల గురించి వివరించారు. అంనతరం కేవికే సమన్వయకర్త డా. కె. రాఘవేంద్ర చౌదరిగారు మాట్లాడుతూ ప్రత్తి విత్తనాలు విత్తుకునేటప్పుడు విత్తన శుద్ధి చేసుకోవాలని, అలాగే ప్రత్తిలో ఎరువుల యాజమాన్యం, కలుపు యాజమాన్యం, చీడపీడల యాజమాన్యం, అధిక సాంద్రత పద్ధతిలో విత్తుకోవడం వలన కలిగే ప్రయోజనాల అలాగే ఉల్లి సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు కందిలో దీర్ఘకాలిక, స్వల్పకాలిక రకాల మరియు యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు వివరించారు అలాగే కేవీకే లో అందుబాటులో ఉన్న నూతన విత్తన రకాల గురించి రైతులకు తెలియచేసారు.ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త కిషోర్ కుమార్ మాట్లాడుతూ రైతులు వ్యవసాయంలో ఆధునిక సాంకేతికను వాడుకొని ఖర్చు తగ్గించుకొని అధిక లాభాలు పొందవలిసిందిగా సూచించారు. అనంతరం పెద్దకడుబురు వ్యవసాయ అధికారి వర ప్రసాద్ మాట్లాడుతూ వివిధ పంటల్లో సరైన మోతాదులో సూచించిన మేరకే ఎరువులు మరియు పురుగుల మందులను వాడుకోవాలని రైతులకు సూచించారు అనంతరం డా. ఎమ్. వి. నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో పశువులు మరియు సన్నజీవాలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు పాల్గొన్నారు.

ఆదోనిలో భారీ వర్షం.. రైతన్నల్లో హర్షం

– ఎరువుల షాపుల్లో పెరిగిన సందడి

ఆదోనిలీగల్, జూన్11, ప్రభాతవార్త;

ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణణగా పట్టణ ప్రాంతంలో ఉన్న ఎరువుల దుకాణాల్లో రైతుల సందడి ఊపందుకుంది. బుధవారం సాయంత్రం 7 గంటల సమయంలో ఆదోని పట్టణంలో కురిసిన భారీ వర్ష రెండు గంటలపాటు కురవడంతో పట్టణ ప్రజలే గాక పాదచారులు, వాహనదారులు కూడా తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఏదేమైనా వరుణుడు కరుణణంచడంతో రైతన్నలు తమ పొలం పనుల్లో బిజీబిజీగా అవుతున్నారు. పట్టణంలో ఉన్న ఎరువుల దుకాణాల్లో కూడా రైతులు ఎరుము కొనుగోలు కోసం బారులు తీరారు. అప్పులు చేసి రైతులు పండించిన పంటకు అనంతరం పూర్తి గిట్టుబాటు ధర లభించేనా అన్న సందిగ్ధంలో నియోజకవర్గ రైతులు ఉన్నారు. వరుణుడు కరుణించడమే ఒక వరమని రైతులు సంబరపడుతున్నారు.

బదిలీల కౌన్సిలింగ్‌లో ఫ్యాన్లు ఏర్పాటు చేయడం అభినందనీయం

కర్నూలు విద్య, జూన్ 11, ప్రభాతవార్తః

సిల్వర్ జూబ్లి డిగ్రీ కళాశాల యందు ఉపాధ్యాయుల బదిలీల కౌన్సిలింగ్‌లో ఉక్కపోతతో అసౌకర్యంగా ఉండడంతో ఎస్టీయు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఫ్యాన్లను ఏర్పాటు చేసినందుకు జిల్లా విద్యాశాఖాధికారి శామ్యూల్ పాల్ వారిని అభినందించారు. కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ గోకారి, టికే జనార్ధన్, అజాం బేగ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి సుంకన్న, బి నాగరాజు, రా ష్ట్ర మాజీ అధ్యక్షులు షణ్ముర్తి, సీనియర్ నాయకులు శ్రీధర్, నాగరాజు, ఉశేన్‌మియా, ముర్తుజా వలి, రాఘవేంద్ర, నారాయణ, హనుమంతు వెంకటరాముడు, శివ తదితరులు పాల్గొన్నారు.

రూ.11 కోట్ల ఆర్ అండ్ బి నిధులతో అభివృద్ధి పనులు

– రూ.2.30 కోట్లతో మంచినీటి వాగుపై వంతెన నిర్మాణానికి భూమి పూజ : ఎమ్మెల్యే బుడ్డా

వెలుగోడు, జూన్ 11, ప్రభాతవార్తః

శ్రీశైలం నియోజకవర్గంలో రూ.11 కోట్ల ఆర్ అండ్ బి నిధులతో బిటి రోడ్లు, వంతెన నిర్మాణాలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. బుధవారం రేగడగూడూరు గ్రామం నుండి గ్రామ శివారు వరకు రూ.1.90 కోట్ల ఆర్ అండ్ బి నిధులతో నిర్మించదలిచిన బిటి రోడ్డు పనులకు భూమి పూజ నిర్వహించారు. అదేవిధంగా వెలుగోడు పట్టణ శివారులోను మంచినీటి వాగుపై రూ.2.30 కోట్ల ఆర్ అండ్ బి నిధులతో నిర్మించదలిచిన వంతెన పనులకు ఆయన భూమిపూజ నిర్వఇంచారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ అన్నారపు శేషిరెడ్డి, వంగాల కృష్ణారెడ్డి మండ్ల శేఖర్‌రెడ్డి, మండల అధ్యక్షులు అబ్దుల్ కలాం, పట్టణ అధ్యక్షులు మోమిన్ రసూల్, పట్టణ ప్రధాన కార్యదర్శి శీలం వీరభద్రుడు, మండల మైనార్టీ నాయకులు డాక్టర్ జాకీర్ ఉశేన్, ఖలీల్‌ఖాన్, రఘుస్వామిరెడ్డి, ఇదాయతుల్లా ఖాన్, మాజీ ఎంపీపీ ఎల్లాల కృష్ణుడు, విజయమోహన్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, బిజెవైయం నాయకులు విజయ్‌మోహన్‌రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు రాజశేఖర్‌రెడ్డి, బిజెవైఎం నాయకులు నాగేశ్వర్‌రెడ్డి,ల షాలుబాష చిన్నవలి, తహశీల్దార్ శ్రీనివాస్ గౌడ్, ఎంపీడిఓ మధుసూదన్‌రెడ్డి, నాయకులు సంజీవరాయ ప్రసాద్, బలుస రాము, జె శ్రీనివాసులు, ఇంతియాజ్ అహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబు తోనే సాధ్యం ..!

: టిడిపి ఇన్చార్జి రాఘవేందర్ రెడ్డి కోటి 35 లక్షలతో చేపట్టే రోడ్డు పనులకు భూమి పూజ....

పెద్దకడబూరు జూన్ 11 ప్రభాతవార్త :

మండల పరిధిలో కల్లుకుంట నుండి మేకడోనా రోడ్డుకు కోటి 35 లక్షలు నాబార్డ్ నిధులు ద్వారా చేపట్టే నిర్మాణ పనులకు మంత్రాలయం టిడిపి ఇన్చార్జి రాఘవేందర్ రెడ్డి రాష్ట్ర టిడిపి అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న లు బుధవారం భూమి పూజ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుకుంట మేగడోనా గ్రామాల మధ్య రోడ్డు అధ్వానంగా తయారై ప్రజలు వెళ్లడానికి తీవ్ర ఇబ్బందులు పడేవారని నాబార్డ్ నిధుల ద్వారా రోడ్డు వేయడం జరుగుతుందన్నారు అలాగే ఇప్పటికే మంత్రాలయం నియోజకవర్గంలో ఆయా గ్రామాల్లో 10 కోట్లతో సిసి రోడ్లు వేశామన్నారు రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబుతోనే సాధ్యమని వచ్చే నాలుగేళ్లలో సంక్షేమము మరియు అభివృద్ధి పరుగులు పెట్టిస్తారు అన్నారు త్వరలోనే రైతులకు అన్నదాత సుఖీభవ విద్యార్థులకు తల్లికి వందనం పథకాలకు సంబంధించి నిధులు విడుదల చేయడం జరుగుతుందన్నారు అనంతరం మండల టిడిపి నాయకులు ఏరువాక పౌర్ణమి వేడుకల్లో పాల్గొని రైతులకు శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు ఏసేపు మీసేవ ఆంజనేయులు వీరేష్ గౌడ్ తలారి అంజి కల్లుకుంట డీలర్ తాయన్న మేకడోన కాళ్ల ఉసేని హజరత్ వలి అధిక సంఖ్యలో టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

నాణ్యమైన దిగుబడుల సాధనకు రైతులు కృషి చేయాలి

– జిల్లాలోని రైతులకు ఏరువాకపౌర్ణమి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్

నంద్యాల, జూన్ 11, ప్రభాతవార్త ప్రతినిధి

రైతులు నాణ్యమైన దిగుబడులను సాధించడానికి శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనలు పాటిస్తూ ఆదాయాన్ని పెంచి పెట్టుబడి తగ్గించే దిశగా ముందుకు సాగి వ్యవసాయం లాభసాటిగా మార్చుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సూచించారు. బుధవారం కలెక్టరేట్ అవరణంలోని వ్యవసాయ పరిశోధనా కేంద్ర ప్రాంగణంలో ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి మురళీక్రిష్ణ, వ్యవసాయసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రైతులు, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారులు ఇస్తున్న సూచనలు, సలహాలు పాటిస్తూ మెరుగైన దిగుబడిని సాధిస్తూ పెట్టుబడిని తగ్గించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో

నీటిసదుపాయం, సారవంతమైన భూమి సంవృద్ధిగా ఉందన్నారు. రానున్న రోజుల్లో వర్షాలు బాగా కురిసే అవకాశం ఉందని, భూమిసారవంతంగా ఉంటేనే పెట్టుబడి తగ్గి రైతులకు ఆదాయం వచ్చే అవకాశముంటుందన్నారు. రైతుబాగుంటేనే రాష్ట్రం, దేశం బాగుంటుందన్నారు. రైతులకు అవసరమైన ప్రోత్సాహం ఇవ్వడానికి రాష్ట్రప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. రైతులు పంటపొలాలను ఖాళీగా ఉంచకుండ ఏదో ఒక పంటవేస్తూ ఉండాలన్నారు. చిరుధాన్యాల పంటలైన కొర్రలు, రాగులు, సోయాబీన్, తదితర పంటలు వేసేలా రైతులను ప్రోత్సహించాలన్నారు. అలాగే ప్రకృతి వ్యవసాయంపై పెద్ద ఎత్తున దృష్టి సారించాలన్నారు. జిల్లాలో క్రిమిసంహారకమందులు, నీటిని అవసరాని న్ మించి వినియోగిస్తున్నారన్నారు. వాటిని తగ్గించే దిశగా అవగాహన కల్పించాలన్నారు. రైతుకుటుంబాలు ఎల్లప్పుడు ఆనందంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు.

సూపర్ సిక్స్‌లో శ్రీశైలం నియోజకవర్గ అభివృద్ధి

: ఎన్‌డిఏ ప్రభుత్వంలో రూ.150కోట్ల నిధులు మంజూరు

: నేటితో రాష్ట్రంలో ఎన్‌డిఏ పరిపాలనకు ఏడాది పూర్తి

: మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డికి అభివృద్ధిలో సవాల్

: శిల్పా అవినీతి చిట్టా రెడ్‌బుక్‌లో రెడీ

: 578 పనులకు గాను 396పనులకు రూ.150కోట్లతో అభివృద్ధి

ఆత్మకూరు,జూన్11,ప్రభాతవార్త: రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటితో సంవత్సర కాలం పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో సూపర్‌సిక్స్‌లో శ్రీశైలం నియోజకవర్గం అభివృద్ధి రూ.150కోట్ల నిధులతో చేపట్టడం జరిగిందని శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి తెలిపారు. బుదవారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నియోజకవర్గ అభివృద్ధిపై ప్రభుత్వశాఖలో చేపట్టిన పనులపై మీడియా ముందు వివరాలను వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, దేశ ప్రధాని నరేంద్రమోది సహకారంతో ఎన్నికలో ఇచ్చిన హామీలను అమలు చేస్తూ ఏడాది పరిపాలనలో నియోజకవర్గ అభివృద్ధికి రూ.355కోట్ల అంచనాలతో ప్రతిపాదనలు పంపించడం జరిగిందని గుర్తు చేశారు. అందులో ప్రస్తుతం నియోజకవర్గంలో 396 పనులకు రూ.150కోట్ల నిధులతో అభివృద్ధి చేపటడం జరిగిందని అన్నారు. నియోజకవర్గంలో పిఆర్‌యు రూ.21కోట్లు పంచాయతీరాజ్‌శాఖ రూ.3కోట్లు, గ్రామీణ నీటి సరపరా శాఖ రూ.19కోట్లు, ఆత్మకూరు పురపాలక అభివృద్ధి రూ.13కోట్లు, చెంచుల అభివృద్ధి ఐటిడిఏ శాఖ రూ.3.43కోట్లు, రహాదారులు భవనముల శాఖ ఆధ్వర్యంలో రూ.10.70కోట్లు కేసికేనాల్ పికప్ ఆనకట్ట, పిల్ల కాల్వలు వాటి అభివృద్ధి కోసం రూ.1.5కోట్లు, తెలుగు గంగా సిద్దాపురం ప్రాజెక్టు సాగు, త్రాగు నీరు అందించే రైతన్నల శ్రేయోస్సు కోసం రూ.5కోట్లు, గ్రామీణప్రాంతాలలో చెరువుల అభివృద్ధికి మైనర్ ఇరిగేషన్‌శాఖకు రూ.40లక్షలు, మహనంది పుణ్యక్షేత్రం అభివృద్ధి కోసం రూ.17కోట్లు, శ్రీశైలం డ్యామ్ భద్రతకు రూ.40కోట్లు, ఏపిఎస్‌పిడిసిఎల్ విద్యుత్‌శాఖ శ్రీశైలం నందు 33కేవి సబ్ స్టేషన్ నిర్మాణంకు రూ.7కోట్లు, శ్రీశైలంలో అగ్నిమాపక స్టేషన్ నిర్మాణం, వాటి అభివృద్ధికి రూ.1.50కోట్లు, ఆత్మకూరు పట్టణంలో ఇస్తేమా నిర్వహానకు రూ.2కోట్లు, వసతి గృహాలలో ఎస్సీ విద్యార్థుల మౌళిక సదుపాయాల కోసం ఆత్మకూరు పట్టణంలో రూ.3కోట్లు, సర్వశిక్ష అభియాన్ ద్వారా పాఠశాలల అభివృద్ధి కోసం రూ.6.97కోట్లు, నియోజకవర్గంలో ఆనారోగ్యంతో బాధపడుతున్న ప్రవేట్ వైద్యశాలలో చికిత్స తీసుకున్న పేద ప్రజలకు ముఖ్యమంత్ర సహాయ నిధి క్రింద రూ.2.29కోట్ల సహాయం అందించిన ఎన్‌డిఏ ప్రభుత్వం ఏడాదిలోనే కోట్లాది రూపాయాలతో అభివృద్ధి చేపటడం జరిగిందన్నారు. గడిచిన ఐదేళ్ల పాలనలో నియోజకవర్గానికి ఎన్ని నిధులు తెచ్చారో నిరూపించే దమ్ము మాజీ ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డికి ఉందా అంటూ సవాల్ విసిరారు. నియోజకవర్గంలో మాజీ ఎంఎల్ఏ శిల్పా అవినీతి చిట్టా రెడ్ బుక్‌లో రెడి అవుతుందని త్వరలో జైలు శిక్ష తప్పదంటూ ఘాట్‌గా హెచ్చరించారు. రాష్ట్రంలో ఎన్‌డిఏ ప్రభుత్వం ప్రజలకు హామీలను నేరవేరస్తూ సూపర్‌సిక్స్ పథకాలలో తల్లికి వందనం అనే పథకం కుటుంబంలో విద్యార్థులు చదువుకుంటున్న ప్రతి పిల్లవాడి తల్లిఖాతాలోనేడు రూ.15వేలు జమ చేసిన ఘన చరిత్ర ఎన్‌డిఏ ప్రభుత్వానికి దక్కిందని తెలిపారు. వెన్నుపోటు దినోత్సవం అంటూ ప్రజలను మభ్యపడుతూ అభివృద్ధి చేయలేని ప్రభుత్వాని ప్రజలు మరిచిపోతే మళ్లీ వెన్నుపోటు దినోత్సవం అంటూ ప్రజలో తిరగడం ఎంత వరకు సరైందని వివరించారు. నువ్వు చేసిన అభివృద్ధి నియోజకవర్గంలో లెక్కలతో సహ చూపించేదుకు చర్చకు సిద్దమేనా అంటూ మాజీ ఎంఎల్ఏ శిల్పాచక్రపాణిరెడ్డికి మరోసారి మీడియా సమక్షంలో సవాల్ విసిరారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షులు జెట్టి.వేణుగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ తిరుపమయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజలకు జీవితాంతం రుణపడివుంటాను

– నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య

పగిడ్యాల, జూన్ 11,ప్రభాతవార్త

నందికొట్కూరు నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషిచేస్తానని, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేగా గెలిపించిన నియోజకవర్గం ప్రజలకు జీవితాంతం రుణపడివుంటాననీ ఎమ్మెల్యే గిత్త జయసూర్య ఉద్ఘాటించారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలం పడమర ప్రాతకోటలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా రూ.90లక్షలతో నిర్మించిన సిసిరోడ్లను బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఎమ్మెల్యే జయసూర్య మాట్లాడుతూ పాతికేళ్ల అనంతరం తెలుగుదేశం పార్టీ నందికొట్కూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా విజయం సాధించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యేగా గెలిపించినటు వంటి నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలనీ, వారికి జీవితాంతం రుణపడివుంటాననీ ఈ సందర్భగా తెలియజేస్తున్నానన్నారు. పాతిలేకేళ్ల అనంతరం తెలుగుదేశం పార్టీ విజయకేతనం ఎగురవేసి పార్టీప్రతిష్టను నిలబెట్టిన నాయకులకు, కార్యకర్తలకు ముఖ్యంగా ప్రజలకు రుణం తీర్చుకునేవిధంగా పనిచేయాలనీ కసితో పట్టుదలతో నియోజకవర్గంలో శక్తివంచనలేకుండా శ్రమిస్తున్నానన్నారు. పేదల బహీనవర్గాల అట్టడునవున్న ఉన్నత వర్గాలలోని నిరుపేదలైన వారు కావచ్చు ఆసుపత్రులలో వైద్యం చేయించుకున్న వారికి సిఎం సహాయనిధికింద రూ.1కోటి 70లక్షలు అందజేయడం జరిగిందన్నారు. ప్రజల ఆరోగ్యపట్ల ప్రేమ అభిమానం ఉన్నదనడానికి నిదర్శనం సిఎం చంద్రబాబు అన్నారు. పగిడ్యాల

మండలంలో 39 పనులకు సంబందించి రూ. 2.50 కోట్లతో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టామనీ, నందికొట్కూరు మండలంలో 42 పనులకు రూ. 2.76 కోట్లు, జూపాడు బంగ్లా మండలంలో 31 పనులకు సంబంధించి రూ.2.50 కోట్లపనులు, పాముపాడు మ ండలంలో 43 పనులకు రూ.2.65 కోట్లు, మిదుతూరు మండలంలో 31 పనులకు రూ.2.45 కోట్లు కొత్తపల్లె మండలంలో 48 పనులకు రూ. 2.50 కోట్ల పనులు మొత్తం 16కోట్లతో అభివృద్ధిపనులు చేపట్టడం జరిగిందన్నారు. కొత్తపల్లె మండలాన్ని రోల్‌మోడల్‌గా తీర్చి దిద్దాలనే సంకల్పంతో మండల కేంద్రమైన కొత్తపల్లెలో రూ. 90 లక్షలతో సిసిరోడ్ల నిర్మాణం చేపట్టామన్నారు. పగిడ్యాల మండలంలోని పెద్ద గ్రామ పంచాయతీలు పగిడ్యాల, ప్రాతకోట, నెహ్రూనగర్ గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్‌డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇచ్చిన మాట ప్రకారం అమలు చేస్తున్నామనీ, గతప్రభుత్వం లాగా మాట తప్పడంలేదనీ, గతంలో పనిచేసిన సిఎం జగన్మోహన్‌రెడ్డి పేరు ఉచ్చరించేందుకు కూడాను మనసు ఒప్పడంలేదన్నారు. వృద్ధులకు , వికలాంగులకు, వితంతువులకుపెన్షన్ పెంచుతామనీ చెప్పి మోసం చేసి ఎన్నికల్లో గెలిచిన జగన్మోహన్‌రెడ్డి పెన్షన్ పెంచలేని చేతగాని దద్దమ్మ అన్నారు. సిఎం చంద్రబాబు సంక్షేమానికి – అభివృద్ధికి సమానమైన ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్ దిశలో ముందుకు తీసుకెళ్తున్నారన్నారు. పంచాయతీరాజ్ శాఖమాత్యులు, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్‌కళ్యాణ్ పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ప్రత్యేకమైన దృష్టిసారించి గత ప్రభుత్వంలో గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు ఇబ్బంది పడ్డట్టు కాకుండా పంచాతీయలకు వచ్చే నిధులు నేరుగా అందించేందుకు పెండింగ్‌లో ఉన్ననిధులను మంజూరు చేయిస్తున్నారనీ ఎమ్మెల్యే గిత్త జయసూర్య ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ డీఈ ధనిబాబు, నందికొట్కూరు మార్కెట్ యార్డు చైర్మెన్ వీరం ప్రసాద్‌రెడ్డి, ఎంఈఓ సుభాన్, ఎంపిడిఓ శ్రీమతి సుమిత్రమ్మ,తహశీల్దార్ శివరాముడు, పిఆర్ ఎఈ జావీద్, ఏపిఓ మద్దిలేటి, ఎపిఎం కళావతి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శేషమ్మ, సర్పంచ్ పిట్టల శేషమ్మ, ఎంపిటిసి డాక్టర్ నాగశేషులు, టిడిపి నాయకులు ఉశేన్‌సాహెబ్, నాగశేషు, లోకానందరెడ్డి, పుల్యాల రాజశేఖరెడ్డి, దామోదరెడ్డి, కెసి.కెనాల్ నీటితీరువాసంఘం చైర్మెన్ పరమేశ్వరెడ్డి, విద్యాకమిటీ చైర్మెన్ మిద్దె బాబు, తెలుగు వెంకటేశ్వర్లు, పులికంటి లక్ష్మన్న, దత్తపుత్రుడు, అశోక్, టిడిపి నాయకులు, కార్యకర్తలు గ్రామపెద్దలు ప్రజలు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు..

: నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

కర్నూల్ మున్సిపాలిటీ జూన్ 2 ప్రభాతవార్త

బుధవారం నగరపాలక సంస్థలో పనిచేసే నాన్‌పబ్లిక్ హెల్త్ వర్కర్లు వేతనాల పెంపు విషయమై, విధులను బహిష్కరించి సమ్మెలోకి వెళ్ళిన నేపథ్యంలో, నగరంలో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నట్లు నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు తెలిపారు. ఈ మేరకు బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. తాగునీటి సరఫరా విభాగం సిబ్బంది ఈ నెల 10వ తేదీ నుండి సమ్మెలోకి వెళ్ళారని, అయినప్పటికీ ప్రజలకు ఎటువంటి ఇబ్బందీ లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అయితే పైప్‌లైన్ జంక్షన్ల వద్ద వాల్ తిప్పితే ఏయే ప్రాంతానికి నీళ్ళు వెళ్తాయో అనేది ప్రత్యామ్నాయ సిబ్బందికి సరైన అవగాహన లేక కాస్తా ఇబ్బంది పడుతున్నట్టు తెలిపారు. సాధ్యమైనంత మెరుగ్గా తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రజలు నగరపాలకకు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

పెద్దమ్మతల్లికి మొక్కులు తీర్చుకున్న మాజీ ఎమ్మెల్యే కాటసాని

బనగానపల్లె, జూన్ 11, ప్రభాతవార్తః

బనగానపల్లె మండలం యాగంటి పల్లె గ్రామంలో పెద్దమ్మ దేవర జాతర సందర్భంగా యాగంటిపల్లె గ్రామ పెద్దలు వైయస్ఆర్‌పార్టీ నాయకులు, కార్యకర్తల ఆహ్వానం మేరకు మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అవుకు మండల వైఎస్సార్‌పార్టీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి విందు కార్యక్రమానికి హాజరయ్యారు. అక్కడికి చేరుకోగానే అధిక సంఖ్యలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామపెద్దలు శాలువలతో సత్కరించి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో గ్రామపెద్దలు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు గుంటుపల్లి హరిబాబు చైర్మన్‌గా ప్రమాణ స్వీకారము

నంద్యా, జూన్ 11,ప్రభాతవార్తప్రతినిధి

నంద్యాల మార్కెట్ యాడు చైర్మన్‌గుంటుపల్లి హ